క్లుప్తంగా

డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్‌కు సీఎస్సార్ ప్రగతి అవార్డు



సీఎస్సార్ ప్రగతి అవార్డు అందుకుంటున్న రెడ్డీస్ ల్యాబ్ అధికారులు

త్రిపురారం : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సావాల్లో సందర్భంగా నిర్వహించిన పారిశ్రామిక ప్రగతి కార్యక్రమంలో రెడ్డీస్ ల్యాబ్ పరిశ్రమ సీఎస్సార్ ప్రగతి అవార్డుకు ఎంపికైంది. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ వినయక్ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, రవీంద్రకుమార్, నోముల భగత్ యాదవ్‌లు ఈ అవార్డును పరిశ్రమ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ హెడ్ కృష్టారావు, లైజన్ ఆఫీసర్ శరత్ చంద్రారెడ్డి, హెచ్‌ఆర్ హెడ్ నారాయణ రావు, జానపాటి సతీష్ యాదవ్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

రేపు ఊరూరా చెరువుల పండుగ

నిడమనూరు : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8న మండలంలో ఊరూరా చెరువుల పండుగను నిర్వహించనున్నట్లు నీటి పారుదల శాఖ ఈఈ శ్రీనివాస్, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్‌లు మంగళవారం తెలిపారు. మండలంలో నిడమనూరు, తుమ్మడం, వ్లభాపురం, వెంగన్నగూడెం, వెంకటాపూర్, ఊట్కూర్, మార్వాక, ముప్పారం, ఎర్రబెల్లి, ఎర్రగూడెం, రాజన్నగూడెంగుంటిపల్లి, సోమోరిగూడెం చెరువుల వద్ద గురువారం సాయంత్రం 5గంటలకు ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్

త్రిపురారం : మండలంలోని మర్రిగూడెం గ్రామంలో బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను మర్రిగూడెం సర్పంచ్ బాల్తి పద్మ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆటలతో స్నేహభావం పెంపొందించుకోవాలన్నారు. ఈ కా ర్యక్రమంలో బాల్తీ శ్రీనివాస్, బుసిరెడ్డి పౌండేషన్ కో ఆర్డినేటర్, మండలి లింగయ్య, రాయనబోయిన చిరంజీవి, గండే అశోక్, కోటి, సైదయ్య, కాంతి, నరేష్ పాల్గొన్నారు.

మజ్జిగ, అంబలి ప్యాకెట్ల పంపిణీ



మజ్జిగ, అంబలి ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని కూడళ్ల వద్ద బుసిడిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మజ్జిగ, అంబలి ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవిలో ఎండలు మండుతున్న దృష్ట్యా నాగార్జనసాగర్ నియోజకవర్గంలో పలు చోట్ల పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రాల సరిహద్దులు విధులు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సబ్సిడీపై జీలుగ, జనుము విత్తనాలు

పెద్దవూర : రైతులకు సబ్సిడీపై జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి కె. సందీప్ మంగళవారం తెలిపారు. కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం జీరాక్స్‌ను తీసుకుని సంబంధిత ఏఈఓల వద్దకు వెళ్లాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విత్తనాల దుకాణాల్లో తనిఖీలు



తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

నల్లగొండ టౌన్ : పట్టణంలోని పలు విత్తనాల దుకాణాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వై.సుచరిత తనిఖీలు నిర్వహించారు. ఆయా దుకాణాల్లో పత్తి, వరి విత్తనాల స్టాకు, రికార్డులను పరిశీలించారు. నకిలీ విత్తనాలు విక్రయించవద్దని, ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరలకు విత్తనాలు విక్రయించవద్దని దుకాణదారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె దుకాణదారులను హెచ్చరించారు. ఆమె వెంట నల్లగొండ ఏడీఏ శ్రవన్‌కుమార్, ఏఓ సుమన్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

- విలీన గ్రామాల్లో చెత్తా చెదారంతో నిండిన వీధులు
- అధ్వానంగా డ్రెయినేజీలు
- పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతున్న ఆ వార్డు సభ్యులు



వడ్డెరగూడెంలో అధ్వానంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థ

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీ గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. సిబ్బంది కొరతతో ఆ గ్రామాలపై మున్సిపాలిటీ శ్రద్ధం చూపడం లేదని ఆ గ్రామాస్తులనుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల నుంచి బలవంతంగా పన్నులు వసూలు చేస్తున్నారు కానీ సౌకర్యాలు కల్పించడంలో మాత్రం శ్రద్ధ చూపించడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆగ్రామాల్లో ఏవీధి చూసినా చెత్తా చెదారంతో పాటు డ్రెయినేజీ వ్యవస్థ మరింత అస్తవ్యస్థంగా మారింది. పలు వార్డుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తా, చెదారం దర్శనం ఇవ్వడంతో పాటు పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. డ్రెయినేజీల్లో చెత్తా చెదారం నిండి వీధుల్లో పొంగి పార్లుతున్నాయి. దీంతో దుర్వాసన వెదజల్లుతుందని కాలనీవాసులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పారిశుద్ధ్య వ్యవస్థ ప్రత్యేక దృష్టి సారించే విధంగా చూడాలని ఆ విలీన గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సిబ్బందిని అప్రమత్తం చేస్తాం



విలీన గ్రామాల్లో పారిశుద్ధ్యంపై కూడా దృష్టిని సారిస్తాం. పారిశుద్ధ్య సిబ్బందిని అప్రమత్తం చేసి డ్రెయినేజీల్లో పూడిక చెత్తా చెదారం తొలగింపజేయిస్తాం. మురుగు నీటిలో కూడా ఫాగింగ్ చేయించేందుకు చర్యలు చేపడుతాం. ఏమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురవాలి.

– రవీందర్‌సాగర్, మున్సిపల్ కమిషనర్

విలీన గ్రామాలను సందర్శించాలి



మున్సిపాలిటీ పరిధిలోని విలీని గ్రామాలపై చిన్న చూపు చూడొద్దు. వార్డుల్లోకి పారిశుద్ధ్య కార్మికులు ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు పోతారో ఎవరికి తెలియదు. విలీన గ్రామాల్లో మున్సిపల్ అధికారరులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ సందర్శించి దాఖలాలు లేవు. అన్ని రకాల పన్నులు వసూలు చేసే అధికారులు సౌకర్యాలు ఎందుకు కల్పించరు. చెత్తను తూతూ మంత్రంగానే తరలిస్తూ చేతులు దులుపుకుంటున్నారు.

– తాదోజు శ్రీనివాసాచారి, నందిపాడు

మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ మృతి

- నివాళులర్పించిన మంత్రి జగదీశ్‌రెడ్డి



అనసూర్యమ్మ (ఫైల్)

నిడమనూరు : నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ కొప్పోలు అనసూర్యమ్మ (85) అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం నల్లగొండలో మృతిచెందింది. నిడమనూరు మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన కొప్పోలు అనసూర్యమ్మ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి (2016–18) తొలి మహిళా మార్కెట్ కమిటీ చెర్మన్‌గా నియామకమైంది. అనసూర్యమ్మకు భర్త, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అనసూర్యమమ్మ కుమారుడు కేవీ రామారావు ప్రస్తుతం వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మన్‌గా ఉన్నాడు. అనసూర్యమ్మ మృతిపట్ల మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నిడమనూరు మండల స్థానిక ప్రజాప్రతినిదులు, బీఆర్ఎస్ నాయకులు సంతాపం ప్రకటించారు. అనసూర్యమ్మ అంత్యక్రియలు నల్లగొండలో బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు కేవీ రామారావు తెలిపారు.

అనసూర్యమ్మకు మంత్రి నివాళి

నల్లగొండ : నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ కొప్పోలు అనసూర్యమ్మ అనారోగ్యంతో నల్లగొండలో మంగళవారం మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి జగదీశ్ రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిలు ఆమె మృతదేమాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె కుమారుడు టీఆర్ఎస్ నాయకుడు కేవీ రామారావును వారు ఓదార్చి సంతాపం తెలిపారు.

ముగిసిన బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం



సర్టిఫికెట్ల తో విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : స్థానిక ఎన్ఎస్‌పీ క్యాంపు ఇండోర్ స్టేడియంలో డ్రిస్టిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ తాఫీస్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించి బ్యాడ్మింటన్ సమ్మర్ శిక్షణ శిబిరం మగళంవారంతో ముగిసింది. కోచ్ ఎం. రామకృష్ణ పర్యవేక్షణలో విద్యార్థులు 50మంది వరకు ప్రత్యేక శిక్షణ పొందారు. ఈ సందర్బంగా మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. నవీన్, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ అంజయ్య, కార్యదర్శి ఎండీ అజీముద్దీన్‌లు మాట్లాడారు. శిక్షణ పొందిన రీతిలో ప్రాక్టీస్ చేసుకోవాలన్నారు. సమయం దొరికినప్పుడల్లా ఇండోర్‌స్టేడియంలో ప్రాక్టీస్ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు ఈశ్వర్, సుబ్రమణ్యం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ‘బడిబాట’



శ్రీనాథపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



వేములపల్లి : పాములపాడులో..

హాలియా : మండలంలోని శ్రీనాథ పురంలో జెడ్పీటీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో శ్రీనాథ పురం సర్పంచ్ బొప్పని విజయ్‌కుమార్ మాట్లాడుతూ చింతగూడెం ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో వంద శాతం ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. తలిల్లదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. అలాగే మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలంలో ని కొత్తపల్లిలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, ఎండీ పాషా, సాగర్ల సత్తయ్య, దూసరి మధు, ఈగల లింగయ్య, సుజాత, కొత్తపల్లి గ్రామ వార్డుమెంబర్ శ్రీను, స్కూల్ హెచ్ఎం ఝాన్సీ, టీచర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు వజ్రమ్మ, గోవిందమ్మ, మంగమ్మ, నాగజ్యోతి, సునిత, అండాలు, పిల్లలు, మహిళలు ఉన్నారు.

వేములపల్లి : మాడుగులపల్లి మండలంలోని పాములపాడు గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగయ్య, కృష్ణ, జయమ్మ, లక్ష్మీ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

కుళాయిలకు మోటార్లు పెడితే కఠిన చర్యలు



మాట్లాడుతున్న కమిషనర్ కేవీ. రమణాచారి

నల్లగొండ టూటౌన్ : కుళాయిలకు మోటార్లు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి అన్నారు. మంగళవారం నీలగిరి పట్టణంలో ఎల్ఎస్ గుట్ట వద్ద తాగు నీటి సరఫరాపై సంబంధిత ఉద్యోగులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తాగు నీటి సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు. వేసవి కాలం ముగుస్తున్నందున రాబోయే వర్షాకాలంలో లీకేజీ సమస్యలు రాకుండా చూడాలన్నారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. నల్లా బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలని, బిల్లులు చెల్లించకపోతే నల్లా కనెక్షన్ కట్ చేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఈఈ రాములు, ఏఈ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం



తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని పానగల్లు శ్రీ ప్రహ్లాద వరద లక్ష్మీనరసింహస్వామి కల్యాణం మంగళవారం కనులపండువగా జరిగింది. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం మండప పూజతో ప్రారంభమై స్వామివారికి మహా కుంభాభిషేకం, అలంకారం, బలి నివేదన, పూర్ణాహుతి, శాంతి కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాపోలు శ్రీనివాస్, తోట రామాంజనేయులు, బూరుగు బాలకిషన్, చొక్కారపు వెంకన్న, మాధవి, విజయ మోహన్, మిర్యాల యాదయ్య, మిట్టపల్లి రాజేందర్, వనమా నరసింహ, సాంబశివ, భారతి, ఉమా రాణి, సైదులు, దేవేందర్, వాసుదేవ్, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

త్వరలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తాం



గ్రంథాలయం ఏర్పాటుకు గదిని పరిశీలిస్తున్న చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి

అడవిదేవులపల్లి : త్వరలోనే మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ మైసాసురమర్ధిని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మతో పాటు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొత్త మర్రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనునాయక్‌లతో కలిసి గ్రంథాలయం ఏర్పాటు చేయనున్న రూమ్‌ను పరిశీలించారు. వారి వెంట గ్రామ పంచాయతీ కోఆప్షన్లు యడవల్లి నాగేశ్వర్‌రావు, రాపోలు పుల్లయ్య, ఉప సర్పంచ్ కేశబోయిన కొండలు, బండి వెంకటేశ్వర్లు, పసుపులేటి అజయ్, సైదులు ఉన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం



తాళిబొట్టు చూపుతున్న బ్రాహ్మణులు

నాగార్జునసాగర్ : శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి 49వ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని హిల్‌కాలనీలో రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో కృతాయుగాధిపతి శ్రీలక్ష్మీ నారాయణస్వామి, త్రేతాయుగాధిపతి శ్రీరామచంద్రమూర్తిస్వామి, ద్వాపారయుగం శ్రీగోదాకృష్ణస్వామి, కలియుగ దైవం శ్రీనివాస కల్యాణం, కలియుగ సత్యసంకల్పుడు శ్రీసత్యదేవకల్యాణాలు ఒకే వేదిక్పై మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి రాధాకృష్ణమాచార్యులు మాట్లాడుతూ శ్రీత్రిండి రామానుజ శ్రీమన్నారాయణ చిన్నజీయర్ స్వామి వారు శంశాబాద్‌లో108దివ్యదేశ సుందరమూర్తులతో వైభవంగా కల్యాణాలను నిర్వహించారు. వారి స్ఫూర్తితో ఒకే వేదిక్పై కల్యాణాలు నిర్వహించినట్లు తెలి పారు.

ట్రాన్స్‌ఫార్మర్లలో ఆయిల్ చోరీ

రామగిరి(నల్లగొండ) : ట్రాన్స్‌ఫార్మర్లలో ఆయిల్ చోరీకి గురైన సంఘటన తిప్పర్తి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిప్పలమ్మగూడెం, దుప్పల ఎల్లి వద్ద ట్రాన్స్‌పార్మర్లలో జూన్ 2వ తేదీ తెల్లవారుజామున ఆయిల్ చోరీ జరిగింది. మల్లెపెల్లివారి గూడెం వద్ద కూడా గతంలో ఆయిల్ చోరీ జరిగింది. విద్యుత్ ఏఈ రమ్యారెడ్డి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గ్రూప్ -1 పరీక్ష నిలిపివేయాలి

రామగిరి(నల్లగొండ) : టీఎస్‌పీఎస్సీలో కొత్త బోర్డు సభ్యులను నియమించే వరకు గ్రూప్-1 పరీక్ష నిలిపివేయాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా గ్రంథాలయం ఎదుట నిరుద్యోగులతో కలిసి హాల్‌టికెట్లను దహనం చేశారు.

పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కిషన్‌నాయక్

దేవరకొండ : నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆదివాసీ జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్, పీసీసీ నాయకులు కేతావత్ బీల్యానాయక్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం దేవరకొండ మండల పరిధిలోని పద్మట్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు దేవరకొండ నియోజకవర్గం నుంచి శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. మూడు రోజుల పాటు నియోజకవర్గంలో యాత్ర కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎండీ.ఇమ్రాన్, నేనావత్ కుమార్‌నాయక్, చంద్రమౌళీ, శ్రీధర్‌నాయక్, కొర్ర నాగరాజు, జైపాల్‌నాయక్, జర్పుల బాలు, రమేశ్, లోకేశ్, ఖాజా పాల్గొన్నారు.

ధరణి పోర్టల్‌ను ప్రక్షాళన చేయాలి



మాట్లాడుతున్న అంజయ్య యాదవ్

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌ను తక్షణమే ప్రక్షాళన చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశాన్ని పట్టణంలోని సాయినాథ్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈసంరద్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఫసల్‌బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చి, ఏప్రిల్ నెలలో కురిసిన వర్షాలకు పంటనష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేలు పరిహారం చెల్లించాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో పూర్తిగా ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. మిల్లర్లు సిండికేటుగా మారిపోయి క్వింటాకు 6నుంచి 8 కిలోల వరకు తరుగతీయడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చలమల సీతారాంరెడ్డి, బీజేపీ రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్‌రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కోధాధికారి కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, నాయకులు పేదమాం వెంకన్న, గుడుగుంట్ల సాయన్న, కరుణాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జానకిరాంరెడ్డి, అంతయ్య, మధుసూదన్‌రెడ్డి, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

పగిలిన మంచినీటి పైప్‌లైన్



వృథాగా పోతున్న నీరు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్ పైపు పగిలి నీళ్లు వృథాగా పోతున్నాయి. గతంలో ఇందిరమ్మ కాలనీ నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన ఈ మంచినీటి ట్యాంకు ప్రారంభంలోనే లీకవుతుండటంతో చాలా కాలం వరకు ఈ ట్యాంకులోకి నీటిని సరఫరా చేయలేదు. ఆ తరువాత ప్లాస్టిక్ పైపులతో మరమ్మతులు చేసి కాలనీకి నీటిని సరఫరా చేశారు. మంగళవారం ఆ ప్లాస్టిక్ పైప్ విరిగిపోవడంతో నీరంతా వృథా పోయింది. ఈ విషయం సాయంత్రం వరకు కూడా మున్సిపల్ అధికారులకు తెలియకపోవడం గమనార్హం.

చంద్ర రాజేశ్వర్‌రావుకు నివాళి



నివాళులర్పిస్తున్న నెల్లికంటి సత్యం

నల్లగొండ టౌన్ : దేశవ్యాప్తంగా భూ పోరాటాలకు నాయకత్వం వహించిన సీపీఐ అగ్ర నాయకుడు దివంగత చంద్ర రాజేశ్వర్‌రావు జీవితం ఆదర్శనీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. చంద్ర రాజేశ్వర్‌రావు 109వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ చంద్ర రాజేశ్వర్‌రావు పోరాట స్ఫూర్తితో ప్రజల పక్షం నిలబడి ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.శ్రవన్‌కుమార్, బరిగెల వెంకటేష్, గాదెపాక రమేష్, విశ్వనాథుల లెనిన్, ముండ్ల ముత్యాలు, సకినాల అంజయ్య, పద్మ, సూర్యకుమార్ పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పలువురికి జరిమానా

నల్లగొండ : మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతోపాటు జైల్ శిక్ష తప్పదని ట్రాఫిక్ సీఐ చీర్ల శ్రీను హెచ్చరించారు. సోమవారం వాహనాల తనిఖీల్లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 16 మంది పట్టుబడ్డారన్నారు. ఇందులో ముగ్గురికి కోర్టు మూడు రోజుల జైలు, జరిమానా విధించిందన్నారు. మిగిలిన 13 మందికి రూ.23వేల జరిమానా విధించిందని తెలిపారు. ప్రమాదాల నివారణ లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని సీఐ తెలిపారు.

పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



సమావేశంలో పాల్గొన్న పారిశ్రామిక వేత్తలు

- టీఎస్ ఐ పాస్ ద్వారా జిల్లాలో 608 కొత్త పరిశ్రమలు
- తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నల్లగొండ : రాష్ట్ర ప్రభుత్వం సరళీకృత విధానాల ద్వారా కొత్త పారిశ్రామిక సంస్థల స్థాపనకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తోందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ‘తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం’ కార్యక్రమాన్ని ఎమ్మెల్యేలు నోముల భగత్, రవీంద్ర కుమార్, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ 2014వ సంవత్సరానికి ముందు కరెంటు కష్టాలతో అనేక పరిశ్రమలు, చేనేత, జౌళి శాఖ పరిశ్రమలు మూతపడ్డాయని, కార్మికులు రోడ్డున పడి ఉపాధి కోల్పోయారని అన్నారు. కానీ నేడు 24 గంటలు విద్యుత్ సరఫరాతో చేనేత పవర్ లూం పరిశ్రమలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత టీఎస్ ఐపాస్ ద్వారా నల్లగొండ జిల్లాలో కొత్తగా 608 పరిశ్రమలు స్థాపించినట్లు తెలిపారు. తెలంగాణలో గత పాలకుల కాలంలో పరిశ్రమలు స్థాపించాలన్నా, పెట్టుబడులు పెట్టాలన్నా ఎవరూ ముందుకు రాలేదన్నారు. కానీ నేడు 50 వేల కంపెనీలు, పారిశ్రామిక సంస్థలు తెలంగాణకు వచ్చాయని, 35 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలు, ఐటీ, వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో ఉందని తెలిపారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండి భరోసా కల్పిస్తోందన్నారు. నేత కార్మికులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల బీమా అందజేస్తున్నామన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెస్ యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక అభివృద్ధి సంక్షేమ పారిశ్రామిక రంగాల్లో అగ్రగామిగా ఉన్నామన్నారు. నల్లగొండ జిల్లాలో రైస్ మిల్లులు, సిమెంట్ ఫ్యాక్టరీలు, పరిశ్రమలు స్థాపించారని తెలిపారు. మంత్రి కేటీఆర్ సహకారంతో నూతనంగా ఐటీ టవర్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను అదుపులో ఉంచడం వల్ల గూగుల్, ఆపిల్, అమెజాన్, తదితర కంపెనీలు మన రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలకు రాయితీలు కల్పించి యువకులను, మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో, మిర్యాలగూడలో రెండు చోట్ల పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో రైతాంగం ఎక్కువగా వ్యవసాయం చేసి పంట ఉత్పత్తిని పెంచారని, పంటలకు అనుగుణంగా జిల్లాలో పారిశ్రామికవేత్తలు రైస్ మిల్లులు ప్రారంభించారన్నారు. పారిశ్రామిక రంగంలో టీఎస్ ఐపాస్ అనేది దేశంలోనే ఒక గొప్ప విధానమన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించిన 15 రోజుల్లో పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్తలను, ఇన్నోవేటర్లను సన్మానించారు. పరిశ్రమల శాఖ, చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో తమ ఉత్పత్తులపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఎంపీపీలు విజయలక్ష్మి, కరీం పాషా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్ల మల్లికార్జున రెడ్డి, పరిశ్రమల శాఖ జీఎం. కోటేశ్వరరావు, చేనేత, జౌళి శాఖ ఏడీ ద్వారక్ తదితరులు పాల్గొన్నారు.